# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై

## జనవరి 23న కలెక్టరేట్ ముట్టడి

## ఫిబ్రవరిలో చలో అసెంబ్లీ

2011 సంవత్సరంలో వచ్చిన అనుభవాలతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మరియు పాఠశాల విద్య వికాసానికి నిరంతర ఉద్యమాలు నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ ఉద్యమాల్లో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని కోరుతున్నది.

'అప్రెంటిస్ అంతం-యుటియఫ్ పంతం' అనే నినాదంతో విజయం సాధించాం. 2011 నుండి జరిగే డిఎస్‌సి నియామకాలకు అప్రెంటిస్ షరతులేదు. కానీ డిఎస్‌సి 2008 ద్వారా అపాయింట్ అయిన వారికి పూర్తి జీతాలు చెల్లించాలనే డిమాండ్ నెరవేరలేదు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఇద్దరు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు 8 రోజులు నిరవధిక నిరాహారదీక్ష చేసిన సందర్భంలో అప్రెంటిస్ టీచర్ల జీతాలు పెంచుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అయినా పెంచటం లేదు. ఎమ్మెల్యేల జీతాలు పెంచుకొన్నారు. 9వ పీఆర్‌సీలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలు పెరిగాయి. జిఓ నం. 3 ప్రకారం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ టీచర్ల జీతాలు పెరిగాయి. నాలుగో తరగతి ఉద్యోగుల జీతాలు పెరిగాయి. కానీ అప్రెంటిస్ టీచర్ల జీతాలు పెంచటం లేదు. కనీస వేతనాలు కూడ చెల్లించకుండా ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికైనా జీతాలు పెంచాలని ప్రభుత్వంపై వత్తిడి తేవాలి.

సుదీర్ఘకాలం అవిశ్రాంత పోరాటాల ద్వారా జనవరి 2009లో అప్రెంటిస్ సర్వీస్‌కు సాధించుకున్న నోషనల్ ఇంక్రిమెంట్లు ఎయిడెడ్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు వర్తింప చేసుకోవాలి. అదే విధంగా నెలకి ₹ 398ల జీతంతో వెట్టి చాకిరీ చేసిన స్పెషల్ టీచర్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించాలి. 6 నుండి 10 తరగతులకు బోధించే ఉపాధ్యాయులందరినీ స్కూల్ అసిస్టెంట్స్‌గానే పరిగణించాలి. అందుకనుగుణంగా గ్రేడ్-2 పండిట్ పోస్టులు, పిఇటి పోస్టులు అన్నింటినీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి. సక్సెస్ స్కీమ్, ఆర్ఎంఎస్ఏ పథకం ద్వారా మంజూరయిన టీచర్ పోస్టుల కేటాయింపులో, ప్రమోషన్ల విషయంలో అన్ని మేనేజిమెంట్లకు సమాన న్యాయం చేయాలి. అన్‌ఎయిడెడ్ సర్వీస్‌తో పనిచేసిన ఎయిడెడ్ టీచర్లు మరియు జిఓ 330తో గ్రేడ్-1 స్కేల్ పొందిన పండితుల జీతాలను, పెన్షన్‌లను ప్రభుత్వం దెబ్బతీసింది. యాక్ట్ 37/2007 మరియు యాక్ట్ 1/2005లను సవరించి వారికి ఉపశమనం కల్గించాలి.

క్షేత్ర స్థాయిలో విద్యాధికారుల పోస్టులు ఖాళీగా వుండటం వలన పాఠశాల విద్యాశాఖ పని విధానం దిగజారిపోతున్నది. అన్ని మేనేజ్‌మెంట్ల ఉపాధ్యాయులకు సంఖ్యాప్రాతిపదికన ప్రమోషన్లు ఇచ్చి ఎంఇఓ, డివైఇఓ, జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్ తదితర పోస్టులను భర్తీ చేయాలి. ఇందుకు అవసరమైన అడ్‌హాక్ సర్వీస్ రూల్స్‌ను ప్రకటించాలని ప్రభుత్వానికి సూచించాము. అన్ని ప్రభుత్వ శాఖల్లో వలెనే పాఠశాల విద్యాశాఖలో కూడ ప్రతినెల ప్రమోషన్ల విధానం అమల్లోకి వచ్చింది. దీనితో మారుమూల ప్రాంతాల్లో పనిచేసే వారు బదిలీల్లో కేటగిరీ 1,2 ప్రాంతాలకు చేరుకొనే అవకాశాలు తగ్గిపోతున్నాయనే సమస్య ముందుకొచ్చింది. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్, సర్వీస్ రూల్స్ లేకపోవటం, జీతాలపై ప్రీ ఆడిట్ విధానం, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల ప్రమోషన్లలో జాప్యం తదితర మరికొన్ని సమస్యలు కూడ ఉపాధ్యాయులను వేధిస్తున్నాయి.

ఉపాధ్యాయుల ముఖ్యమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తేది.**23.01.2012 సోమవారం ఉదయం 10 గంటల నుండి కలెక్టర్ కార్యాలయం వద్ద పికెటింగ్** జరుగుతుంది. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని మనవి చేస్తున్నాము. లేకపోతే ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల సందర్భంలో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని తెలియజేస్తున్నాము.

**ముఖ్యమైన డిమాండ్లు**

1. డిఎస్‌సి 2008 ఉపాధ్యాయుల అప్రెంటిస్ సర్వీస్‌కి టైమ్ స్కేల్‌లోని ప్రారంభ వేతనం చెల్లించాలి.
2. నెలకి ₹398లతో పనిచేసిన స్పెషల్ టీచర్ సర్వీస్‌కి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
3. యాక్ట్ 37/2005 సవరించి ఎయిడెట్ టీచర్ల అన్‌ఎయిడెడ్ సర్వీస్‌కి రక్షణ కల్పించాలి.
4. యాక్ట్ 1/2005 రద్దు చేసి అప్‌గ్రేడెడ్ పండితుల జీతాలకు రక్షణ కల్పించాలి.
5. పండిట్, పిఇటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి.
6. గిరిజన పాఠశాలల్లోని అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
7. ఎయిడెడ్ స్కూల్స్‌లోని అప్రెంటిస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
8. మున్సిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ ప్రకటించాలి.
9. గిరిజన పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి.
10. ఎయిడెడ్ స్కూళ్లలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి, ప్రమోషన్లు ఇవ్వాలి.
11. విజయవాడ, విశాఖ కార్పొరేషన్ ఉపాధ్యాయుల జీతాలు 010 పద్దుతో చెల్లించాలి.
12. ఎంఇఓ, డిప్యూటీ ఇఓ, జెఎల్, డైట్ లెక్చరర్ పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలి.
13. మహిళా టీచర్లకు చైల్డ్‌కేర్ లీవ్ (2 సంIIలు) మంజూరు చేయాలి.
14. 1991-1995 మధ్య అపాయింట్ అయిన స్పెషల్ టీచర్ల సర్వీస్‌కి జిఓ 119 వర్తింప చేయాలి.
15. మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ పథకాన్ని వర్తింప చేయాలి.
16. మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలపై ప్రీ ఆడిట్ తొలగించాలి.
17. హైస్కూళ్ళలో బోధనేతర సిబ్బందిని నియమించాలి.

ఉద్యమాభివందనములతో...

**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్**

తేది. 13.01.2012 .................... జిల్లా శాఖ